వాసవి కాలనీలో బసవన్న విన్యాసాలు

సంక్రాంతి సంబురాలు

ఆర్కేపురం, జనవరి 14 : వాసవి కాలనీలో ఆదివారం సంక్రాంతి సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా డుడూ బసవన్నల, గంగిరెద్దుల కోలాహలం నడుమ భోగి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

ఘనంగా భోగి పండుగ

భోగి మంటలు

కందుకూరు, జనవరి 14 : భోగి రోజు తెలుగు లోగిళ్లు కొత్త శోభను సంతరించుకున్నాయి. మామిడి తోరణాలు, రంగురంగుల రంగులవళ్లుల అలంకరణతో తెలుగు లోగిళ్లను సుందరంగా తీర్చిదిద్దారు. ఆవు పేడతో తయారు చేసిన గొబ్బెమ్మలను పిండిపువ్వు, గరికెపోచలతో అలంకరించి వాటిని ముంగిళ్లలో పెట్టి పువ్వులు, నవ ధాన్యాలను పోసి సుందరంగా తీర్చిదిద్దారు. అంతా భోగి మంటల చుట్టు చేరి వెచ్చదనం పొందారు. నేటి నుంచి ఉత్తరాయణ సూర్యుడు రాబోతున్నాడు.

కల్యాణం.. కమనీయం..!

మల్లన్నస్వామి దేవతా విగ్రహాలకు కల్యాణం నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

- వైభవంగా మల్లన్న స్వామి కల్యాణ మహోత్సవం
- కల్యాణానికి భారీగా తరలివచ్చిన భక్తజనం

సైదాబాద్, జనవరి 14 : సైదాబాద్‌లో మల్లన్న స్వామి కల్యాణమహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆదివారం సైదాబాద్ కరణ్‌బాగ్‌కాలనీలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మల్లన్నస్వామి కల్యాణోత్సవాన్ని అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. మల్లన్నస్వామి కల్యాణోత్సవాన్ని తిలకించటానికి వివిధ ప్రాంతాలనుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయంలో ఉదయం స్వామివారి మేలుకొలుపు, కొట్నం, శ్రీ బలిజ మేడల దేవి, గొల్ల కేతమ్మ సమేత శ్రీ మల్లన్నస్వామి వారి కల్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. మల్లన్నస్వామి వారి కల్యాణానంతరం భక్తులు అగ్నిగుండాలు, గొలుసు తెంపడం కార్యక్రమాలు ఒగ్గు పూజారి మారయ్య బృందం ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా నిర్వహించారు. అదే విధంగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్నిగుండాల్లో పలువురు భక్తులు నిప్పుల్లో నడిచి స్వామివారిపై ఉన్న తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం గొలుసు తెంపటం, ఒగ్గు పూజారులకు, శివశక్తులకు సన్మానం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించటానికి వచ్చిన భక్తులు స్వామివారికి కట్న కానుకల సదివింపులు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. కల్యాణోత్సవానికి వివిధ కాలనీల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మల్లన్నస్వామి ఆలయ కార్యనిర్వాహక కార్యదర్శి వీఎన్‌వీ సత్యనారాయణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవటంతోపాటు, సైదాబాద్ పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్లన్నస్వామి స్వామి కల్యాణోత్సవానికి సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, బీజేపీ నాయకులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ ముదికొండ శ్రీనివాస్‌రావు, మాజీ సభ్యులు మడిగల లక్ష్మారెడ్డి, గడ్డం ఆనందు, మణిక్ ప్రభు, శివయాదవ్, లక్ష్మణ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.



మల్లన్నస్వామి, బలిజ మేడలమ్మ, గొల్ల కేతమ్మవార్ల కల్యాణమహోత్సవానికి హాజరైన భక్తులు

ఎల్బీనగర్ ఎస్ఆర్‌డీపీ పనులో భాగంగా ఎల్బీనగర్ బైరామల్‌గూడ లూప్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

ఎస్ఆర్‌డీపీ పనుల్లో మరో అరుదైన ప్రాజెక్ట్

ఎల్బీనగర్, జనవరి 14 : ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎస్ఆర్‌డీపీ పనుల్లో అరుదైన మరో ప్రాజెక్ట్ అందుబాటులోకి రానున్నదని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఎల్బీనగర్ చింతలకుంట సమీపంలోని శ్రీకృష్ణానగర్ కాలనీ ఫ్లైఓవర్‌వద్ద జరుగుతున్న పనులను ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ఎస్ఆర్‌డీపీ పనుల్లో అరుదైన ప్రాజెక్ట్ అతి త్వరలో రాబోతోందన్నారు. బైరామల్‌గూడలో జరుగుతున్న లూప్ ఆకారం త్వరలో అందుబాటులోకి రానున్నదని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ట్రాఫిక్ సుడిగుండాలకు శాశ్వత పరిష్కారంగా రూ. 135 కోట్లతో లూప్ ఫ్లైఓవర్ల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. త్వరలో బైరామల్‌గూడ రెండవ లేవల్ ఫ్లైఓవర్ కూడా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల రాజారెడ్డి, బాబా తదితరులు పాల్గొన్నారు.

పోరు గర్జన సభను విజయవంతం చేయాలి

కందుకూరు. జనవరి 14 : చలో హైదరాబాద్ పోరు గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మేడి మహేశ్ మాదిగ కోరారు. ఆదివారం కందుకూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వాల్ పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శీనన్న ఆదేశాల మేరకు అన్ని మండల కేంద్రాల్లో వాల్ పోస్టర్లను విడుదల చేస్తూ మాదిగలను చైతన్యం చేయడానికి ఈ నెల 29వ తేదిన డప్పు, చెప్పు వృత్తి దారుల పింఛన్ ఇవ్వాలని, పారిశుధ్య కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతూ చలో హైదరాబాదు పోరు గర్జన బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. బహిరంగ సభకు పెద్ద ఎత్తున వచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంద రాజు మాదిగ, ఉపాధ్యక్షుడు కంద పెద్ద నర్సింహ, నాయకులు కొమ్మగాల్ల నర్సింహ, గడ్డం క్రిష్ణ, జంగయ్య మాదిగ, ముచ్చర్ల నర్సింహ మాదిగ, యాదయ్య, సురేశ్ పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబురాలు

ఆర్కేపురం, జనవరి 14 : మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవడం సామాజిక బాధ్యత అని, పండగలను నిర్వహించుకుంటూనే వాటి అవశ్యకతను ముందు తరాలవారికి వివరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్.ఆర్.కె.పురం మహిళామండలి అధ్యక్షురాలు అన్నపూర్ణ, సెక్రటరీ రాధ అన్నారు. ఆదివారం కాలనీ పార్కులో మహిళా మండలి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. గాలిపటాలు ఎగురవేశారు. బసవన్న విన్యాసాలు ఆకట్టుకున్నాయి. బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. భోగి మంటలు వేశారు.

ఎస్.ఆర్.కే పురం మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న మహిళలు

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

సైదాబాద్, జనవరి 14 : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆస్మాన్‌ఘడ్ గాంధీనగర్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీలలో పాల్గొని ముగ్గులు వేసి ప్రతిభను చాటిన మహిళలకు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరూ సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, స్థానిక డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట యాదవ సంఘం భవనంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త తదితరులు

కొత్తపేట యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ఎల్బీనగర్, జనవరి 14 : కొత్తపేట యాదవ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త ఆదివారం ఆవిష్కరించారు. కొత్తపేట యాదవ సంఘం భవనంలో కొత్తపేట యాదవ సంఘం అధ్యక్షుడు తోట శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీతో పాటు కొత్తపేట కార్పొరేటర్ ఎన్. పవన్‌కుమార్, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్, జోగిపర్తి వెంకటేశ్‌గుప్త, యాదవ సంఘం మాజీ అధ్యక్షుడు తోట కృష్ణ యాదవ్, ప్రతినిధులు తోట సురేశ్‌యాదవ్, తోట మధుయాదవ్, తోట శ్రీనివాస్‌యాదవ్, జి. అశోక్ యాదవ్, కె. శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చైనా మాంజాలు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

మాదన్నపేట, జనవరి 14: నిషేదిత చైనా మాంజాలను అమ్ముతున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన ఘటన కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హఫీజ్‌బాబానగర్ ఓమర్ కాలనీకు చెందిన సమీర్ అక్రమంగా చైనా మాంజాలను విక్రయిస్తున్నాడని సమాచారం తెలియడంతో అతని వద్ద నుంచి చైనా మాంజాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కన్నుల పండువగా గోదాదేవి కల్యాణం

కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న శ్రీగోదా రంగనాథ స్వామి కల్యాణం

హరిహర క్షేత్రంలో గోదా రంగనాథుల కల్యాణోత్సం జరిపిస్తున్న ఆలయ అర్చకులు

సైదాబాద్/కందుకూరు/చంపాపేట, జనవరి 14 : మలక్‌పేట పట్లన్‌లోని హరిహర మైసమ్మ క్షేత్రం, సైదాబాద్ కాలనీలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం (రామాలయం)లో ఆదివారం గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం అర్చకుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా అర్చకులు ప్రసంగిస్తూ పవిత్రమైన ధనుర్మాసంలో చేసే పూజలకు భక్తిపరంగా ఎంతో విశిష్టత ఉందని, ఈ మాసంలో జరిగే పూజలన్నీ భగవంతుడి సన్నిధికి చేరుతాయరని అన్నారు. 30 రోజుల పాటు నిర్వహించిన వ్రతం, కల్యాణ మహోత్సవంతో ముగుస్తుందన్నారు. గోదాదేవి కల్యాణాన్ని దర్శించుకున్న వారికి సకల అభిష్టాలు నెరవేరుతాయన్నారు. ఆలయాల్లో గోదా కల్యాణోత్సవ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు, నిర్వహకులు నిర్వహించారు. కల్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులను తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

కొత్తగూడలో..

కన్నుల పండవగా దోదాదేవి కల్యాణం నిర్వహించారు. మండల కేంద్రంలోని కొత్తగూడ గ్రామపంచాయతి పరిధిలో గల సీతారామ శాస్త్రీ నగర్‌లోని లక్ష్మీగణపతి, అఖిలాండేశ్వరి, వేదవేంకటేశ్వరస్వామి దేవాలయంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ధనుర్మాస పూజలు నిర్వహించారు. అనంతరం 10గంటలకు సుదర్శన హోమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు తూండ్ల వినాయకరావు. శైలజ. రాజీవ్‌శర్మ ఆధ్వర్యంలో పండితులు మధ్యాహ్నం 12గంటలకు గోదాదేవి కల్యాణం రమణీయంగా నిర్వహించారు.

ధ్యానాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో..

ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం. శ్రీనివాసశర్మ, ఆలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, దంపతుల సమక్ష్యంలో శ్రీ గోదారంగనాయథస్వామి కల్యాణ మహోత్సవం ఎంతో రమణీయంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలంకించారు. ఈ సందర్భంగా ఆలయంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి మేక సురేందర్‌రెడ్డి, నారగోని శ్రీనివాస్ యాదవ్, ఛాతిరి మధుసాగర్, గూడూరు మధుసూదన్‌రెడ్డి, చీర తిరుమలేశ్, చేగోని సురేశ్‌గౌడ్, బిల్లకంటి కిరణ్‌కుమార్, బీసుకుంట్ల సతీశ్‌గౌడ్, మేకల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త వినాయకరావు

ఏపీఏయూ కాలనీలో పతంగులను ఎగురవేస్తున్న కాలనీవాసులు లింగాల హరిగౌడ్, మడిగల విజయ్‌భాస్కర్‌రెడ్డి, రమేశ్ తదితరులు – సైదాబాద్, జనవరి 14

హైయత్‌నగర్‌లోని బీడీఎల్(భాగ్యలత)కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోగిమంటలు – హైయత్‌నగర్, జనవరి 14